SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 159 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 28-08-2026

# మాది ఓట్లు చీల్చే పార్టీ కాదు



- ❖ప్రత్యర్థులకు అసదుద్దీన్ ఒవైసీ స్ట్రాంగ్ వార్నింగ్
- ❖ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ తప్పకుండా పోటీ చేస్తుందని, అయితే ఎన్ని స్థానాల్లో బరిలోకి దిగుతామనే అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు.
- ❖యూపీలో ఎంఐఎం సంస్థాగతంగా మునుపటి కంటే చాలా పుంజుకుందని అన్నారు.
- ❖ఈసారి గతంలో కంటే అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ తప్పకుండా పోటీ చేస్తుందని, అయితే ఎన్ని స్థానాల్లో బరిలోకి దిగుతామనే అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని మిగతా 2లో

- ➤ఆటోను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ఏడుగురి మృతి, 10 మందికి గాయాలు
- ➤జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఆటోను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది.
- ➤ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి.
- ➤వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.
- ➤మృతులను బొంతా బాబు, బొంతా మణెమ్మ, సంపూర్ణమ్మ, లక్ష్మమ్మ, గంగమ్మ, మరియమ్మ, చౌటుపల్లి సువార్తగా గుర్తించారు.కాగా, బాధితులంతా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా పోలీసులు తెలిపారు.
- ➤వీరంతా ప్రకాశం జిల్లా కొండమంజులూరులో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

### ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి,

# తనిఖీలు చేపట్టాలి

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..



పల్నాడు: జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఆటోను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. మృతులను బొంతా బాబు, బొంతా మణెమ్మ, సంపూర్ణమ్మ, లక్ష్మమ్మ, గంగమ్మ, మరియమ్మ, చౌటుపల్లి సువార్తగా గుర్తించారు.కాగా, మిగతా 2లో

## చిలకలూరిపేట రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర విచారం



- ▸▸పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.
- ▸▸ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఉప ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి చెందారు. అధికారుల నుంచి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు
- ▸▸క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఉప ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి చెందారు. అధికారుల నుంచి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. మిగతా 2లో

## మొజ్తబా ఖొమైనీ బతికే ఉన్నారు, కానీ తీవ్రంగా గాయపడ్డారు

- ఇరాన్‌తో యుద్ధం త్వరలోనే ముగియనుందన్న డొనాల్డ్ ట్రంప్
- సుప్రీం లీడర్ ఖొమైనీ తీవ్రంగా గాయపడ్డారని సంచలన వ్యాఖ్యలు
- రాత్రికి రాత్రే ఇరాన్‌కు చెందిన 22 బోట్లను ధ్వంసం చేశామని వెల్లడి



ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం త్వరలోనే ముగియనుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖొమైనీ మిగతా 2లో

## ఒలింపిక్స్‌లో మన భాగస్వామ్యం పెరగాలి: ప్రధాని మోదీ

- జాతీయ క్రీడా దినోత్సవం 2026 వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'ఖేలో ఇండియా డైలాగ్'ను ఉద్దేశించి ప్రసంగించారు.
- క్రీడలంటే కేవలం పతకాలు సాధించడమే కాదని, వాటిని దేశ నిర్మాణ ప్రక్రియలో అంతర్భాగం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.



న్యూఢిల్లీ: జాతీయ క్రీడా దినోత్సవం 2026 వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ఉదయం 11 గంటలకు మిగతా 2లో

### కరవుపై డ్రామాలు ఆపి

# వాస్తవాలు చూడండి



- ❄రాయలసీమ కరవును అడ్డుపెట్టుకుని జగన్ రాజకీయం చేస్తున్నారన్న కాల్వ
- ❄ఐదేళ్ల పాలనలో సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసింది కేవలం రూ.2 వేల కోట్లేనని వెల్లడి
- ❄జీవో 365తో 102 రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేశారని ఆరోపణ
- ❄రెండేళ్లలో హంద్రీనీవాకు కూటమి రూ.5,050 కోట్లు ఖర్చు చేసిందని స్పష్టీకరణ

రాయలసీమలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను అడ్డం పెట్టుకుని వైసీపీ అధినేత జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు తీవ్రంగా విమర్శించారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీమ ప్రయోజనాలను ఏనాడూ పట్టించుకోని జగన్, ఇప్పుడు కరవుపై డ్రామాలు ఆడుతున్నారని ఆయన మండిపడ్డారు. మిగతా 2లో

- ★గ్రామాల నుంచి ఒలింపిక్స్ దాకా!
- ★ఆటో డ్రైవర్లకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆటోరిక్షా డ్రైవర్లకు ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.
- ★పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటోరిక్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు 'తెలంగాణ ఆటోరిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్-2026'ను అమలు చేయాలని నిర్ణయించింది.
- ★ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.
- ★ఇందుకోసం ఏకంగా రూ.200 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.
- ★ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లకు ఈ పథకం కొంత ఉపశమనం కలిగించే అవకాశం ఉంది.
- ★ఈ పథకం ద్వారా సంప్రదాయ ఇంధన వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోల వినియోగం పెరగనుంది

### ఆటో డ్రైవర్లకు దీర్ఘకాలికంగా

# ప్రయోజనం చేకూరుతుంది

### ఆటో డ్రైవర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్



ఆటో డ్రైవర్లకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆటోరిక్షా డ్రైవర్లకు ప్రయోజనం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌తో నడిచే ఆటోరిక్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు 'తెలంగాణ ఆటోరిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్-2026'ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ఏకంగా రూ.200 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లకు ఈ పథకం కొంత ఉపశమనం కలిగించే అవకాశం ఉంది.ఈ పథకం ద్వారా సంప్రదాయ ఇంధన వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోల వినియోగం పెరగనుంది. పెట్రోల్, డీజిల్ కోసం మిగతా 2లో

## 'రాహుల్.. ఢిల్లీకి ఒక నీతి.. తెలంగాణకు మరో నీతా'



- ⌘10 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు టీసీలు తీసుకున్నరు.. రేవంత్ రెడ్డి వెంటనే GO97 రద్దు చెయ్
- ⌘పాలిటెక్నిక్ విద్యార్థులపై రేవంత్ సర్కారు కర్కశంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వరంగల్: పాలిటెక్నిక్ విద్యార్థులపై రేవంత్ సర్కారు కర్కశంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తోందని మండిపడ్డారు. పాలిటెక్నిక్ విద్యార్థులేమన్నా టెర్రరిస్టులా అని ప్రశ్నించారాయన. తెలంగాణ విద్యార్థుల సమస్యలు రేవంత్‌కు పట్టవాఅని నిలదీశారు హరీష్‌రావు.'విద్యార్థులు వారి భవిష్యత్తు కోసం పోరాటం చేస్తుంటే మిగతా 2లో

### 2014-19 మధ్య బాబు

# బీసీలకు ఒక్క రాజ్యసభ సీటూ ఇవ్వలేదు

### 34% రిజర్వేషన్లు.. మహా డ్రామా

- బాబు జమానాలో ని బీసీల బతుకులు బుగ్గిపాలు
- చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇస్తే కోర్టులో కేసు వేయించి కొట్టించేశాడు
- అయినా రిజర్వేషన్లకు మించి బీసీలను ఓపెన్ కేటగిరీలో ప్రమోట్ చేశాం
- వారికి అత్యధికంగా లబ్ధి జరిగింది జగన్ హయాంలోనే



'బీసీల అభ్యున్నతి విషయంలో ఛాంపియన్ ఎవరైనా ఉన్నారంటే.. అది కేవలం ఒక్క వైఎస్సార్‌సీపీ మాత్రమే. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వారి తల రాతలను మార్చే విప్లవాత్మక సంస్కరణలు మిగతా 2లో

### మంగళగిరిలో మోడరన్ రైతు బజార్.. శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్



రూ.18.55 కోట్ల వ్యయంతో

5.90 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణం

అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో

ఈ ప్రాజెక్టుకు శ్రీకారం

రిటైల్, హోల్ సేల్ స్టాళ్లు, కోల్డ్ స్టోరేజీతో

కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్

మంగళగిరిని దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మిగతా 2లో

### ఆ జిల్లా ఎమ్మెల్యేలతో హరీశ్ రావు

# సీక్రెట్ మీటింగ్.. కేసీఆర్‌కు వెన్నుపోటుకు కుట్ర

### ఆడబిడ్డ మనసు గాయపడింది'.. రాఖీ పండుగ పూట కవిత ఎమోషనల్ కామెంట్స్

- రక్షా బంధన్ (రాఖీ పండుగ) వేళ తెలంగాణ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది.
- తన సోదరుడు, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీరుపై టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.
- కుటుంబంలోనూ, రాజకీయాల్లోనూ జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ.. "ఒక ఆడబిడ్డగా నాక్కూడా ఆత్మగౌరవం ఉంటుంది. ఆయన ప్రవర్తించిన తీరుతో నేను కూడా చాలా హర్ట్ అయ్యాను" అని పేర్కొన్నారు.



రక్షా బంధన్ (రాఖీ పండుగ) వేళ తెలంగాణ రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. తన సోదరుడు, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీరుపై టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పండుగ రోజున మిగతా 2లో

## మొజ్తబా ఖొమైనీ బతికే ఉన్నారు, కానీ తీవ్రంగా గాయపడ్డారు

తీవ్రంగా గాయపడినప్పటికీ, ఇంకా ప్రాణాలతోనే ఉన్నారని పేర్కొన్నారు. ఒక కన్జర్వేటివ్ బ్రాడ్‌కాస్టర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ విషయాలను వెల్లడించారు. "ఆయన చనిపోయారని నేను అనుకోవడం లేదు. కానీ చాలా తీవ్రంగా గాయపడ్డారు. ఆయన శరీరం ఎడమ వైపు భాగం, చేయి, కాలు మొత్తం దెబ్బతిన్నాయి," అని ట్రంప్ తెలిపారు. అయితే, తన వ్యాఖ్యలకు ఆయన ఎలాంటి ఆధారాలు చూపలేదు. ఇరాన్ అధికారులు ఇప్పటికీ నిర్ణయాల కోసం ఖొమైనీని సంప్రదిస్తున్నారని, ఇది ఆయన బతికే ఉన్నారనడానికి నిదర్శనమని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికా సైనిక చర్యల్లో భాగంగా రాత్రికి రాత్రే ఇరాన్‌కు చెందిన 22 బోట్లను ధ్వంసం చేశామని ట్రంప్ ప్రకటించారు. "మా నేవీ, సైన్యం అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఈ యుద్ధంలో త్వరలోనే మేం పెద్ద విజయం సాధించబోతున్నాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందుకు నిరసనలు చేయడం లేదని అడగ్గా.. అక్కడ నిరసనకారులపై కాల్పులు జరపడానికి సైన్యం, స్నిపర్లు సిద్ధంగా ఉన్నారని, అందుకే వారు బయటకు రావడం లేదని బదులిచ్చారు. ఇరాన్ నావికాదళం, వాయుసేన పూర్తిగా నాశనమయ్యాయని, ఆ దేశం చాలా బలహీనపడిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌ను అణ్వాయుధం దక్కించుకోకుండా నిరోధించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 2015 నాటి అణు ఒప్పందం నుంచి వైదొలగాలన్న తన నిర్ణయాన్ని కూడా ట్రంప్ ఈ సందర్భంగా సమర్థించుకున్నారు.

## ఒలింపిక్స్‌లో మన భాగస్వామ్యం పెరగాలి: ప్రధాని మోదీ

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'ఖేలో ఇండియా డైలాగ్'ను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం పతకాలు సాధించడమే కాదని, వాటిని దేశ నిర్మాణ ప్రక్రియలో అంతర్భాగం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 'ఒలింపిక్స్‌లో ఎన్నో రకాల క్రీడలు ఉన్నాయి. కానీ అందులో సగం విభాగాల్లో కూడా భారత జట్లు కనీసం పాల్గొనడం లేదు' అని మోదీ వ్యాఖ్యానిస్తూ, దీనిని ఒక 'చేదు నిజం'గా అభివర్ణించారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మొత్తం 32 క్రీడలు ఉండగా, భారత్ కేవలం 16 విభాగాల్లో మాత్రమే ప్రాతినిధ్యం వహించింది. పతకాల పట్టికలో అధిక సంఖ్యలో ఉండే విభాగాల్లో మనం అసలు పోటీకే వెళ్లడం లేదు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాలు ఆయా క్రీడల్లో పతకాలు సాధిస్తుంటే, మనం మాత్రం కనీస ప్రాతినిధ్యం కూడా చూపలేకపోతున్నాం. మన పతకాల సంఖ్యను గణనీయంగా పెంచుకోవాలంటే, ఆయా క్రీడా విభాగాల్లోనూ పట్టు సాధించాల్సిన అవసరం ఉంది అని ప్రధాని వివరించారు. ఒలింపిక్స్‌లో దేశ భాగస్వామ్యాన్ని మెరుగుపరిచే దిశగా 5 నుంచి 15 ఏళ్ల వయస్సు గల బాలబాలికల్లోని ప్రతిభను వెలికితీసేందుకు దేశవ్యాప్త టాలెంట్ హంట్‌ను చేపడుతున్నట్లు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఎర్రకోట వేదికగా ఆగస్టు 15న దేశ క్రీడా ముఖచిత్రంపై ఒక స్పష్టమైన దృక్పథాన్ని ఆవిష్కరించాను. క్రీడలంటే కేవలం పతకాలకే పరిమితం కాదు. వికసిత భారత్ నిర్మాణంలో దేశ క్రీడా శక్తిని, యువశక్తిని ఏకం చేసే ఒక మహా యజ్ఞం ఇది' అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. యువత దేశానికి వెన్నెముక అని పేర్కొన్నారు. దీనిలో 'మేరా యువ భారత్' ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రతి జిల్లాలోని రెండు కళాశాలల నుంచి యువత భాగస్వాములయ్యారు. క్రీడలను కేవలం ప్రతిభను వెలికితీయడానికే కాకుండా, యువజన నాయకత్వం, పౌర బాధ్యత, దేశ నిర్మాణంలో కీలక సాధనంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. 2036 ఒలింపిక్స్ ఆతిథ్య లక్ష్యంతో పాటు 'వికసిత్ భారత్' దిశగా యువతను నడిపించేందుకు ఈ వేదిక దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో 'యువ సంవాద్' పేరుతో అత్యాధునిక వసతులు, కోచింగ్, స్పోర్ట్స్ సైన్స్ ద్వారా దేశీయ క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంపై చర్చించారు.

## కరవుపై డ్రామాలు ఆపి వాస్తవాలు చూడండి

ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలని హితవు పలికారు. తమ ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు జగన్ ప్రభుత్వం కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని కాల్వ ఆరోపించారు. మరోవైపు, 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.12,441 కోట్లు ఖర్చు చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రూ.13,500 కోట్లకు పైగా ఖర్చు చేసిందని వివరించారు. ఈ బడ్జెట్‌లో మరో రూ.10,014 కోట్లు కేటాయించిందని వివరించారు. గత జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 365 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 198 ప్రాజెక్టులను ప్రీ-క్లోజర్ చేస్తే, అందులో 102 ప్రాజెక్టులు ఒక్క రాయలసీమలోనే ఉన్నాయని కాల్వ శ్రీనివాసులు గుర్తుచేశారు. హంద్రీనీవా విస్తరణ, వేదవతి, గుండ్రేవులు, హెచ్‌ఎల్‌సీ కాలువ ఆధునికీకరణ వంటి కీలక ప్రాజెక్టులను రద్దు చేసి జగన్ రాయలసీమకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హంద్రీనీవాకు ఇప్పటికే రూ.3,850 కోట్లు ఖర్చు చేసిందని, ఈ ఏడాది మరో రూ.1,180 కోట్లు కేటాయించామని తెలిపారు. జగన్ రద్దు చేసిన మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులను తిరిగి ప్రారంభించామని స్పష్టం చేశారు. ప్రస్తుత కరవు ప్రపంచవ్యాప్త సమస్య అని, ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని 12 రాష్ట్రాల్లోని 315 జిల్లాల్లో తీవ్ర పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. కృష్ణా జలాల విషయంలోనూ జగన్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని, 'తెలంగాణ నీళ్లు తోడేస్తుంటే బాబు మౌనం' అని సాక్షిలో, 'కృష్ణా జలాల్లో ఏపీ దోపిడి' అని నమస్తే తెలంగాణలో పరస్పర విరుద్ధ కథనాలతో ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నిబంధనల ప్రకారమే నీటి కేటాయింపులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. చంద్రబాబు సమర్థ నీటి నిర్వహణ వల్లే గత ఏడాది నీటిని నిల్వ చేసుకుని ఈరోజు కొంత వెసులుబాటు కలిగిందని, 2027 జూలై వరకు తాగునీటి అవసరాలకు నీటిని నిల్వ చేస్తున్నామని తెలిపారు. ఈ కష్టకాలంలో రాజకీయాలు మాని, రైతులకు, ప్రజలకు అండగా నిలవాలని జగన్‌కు హితవు పలికారు.

## 'రాహుల్.. ఢిల్లీకి ఒక నీతి.. తెలంగాణకు మరో నీతా'

వాళ్ళ జీవితాలతో ఆడుకుంటున్నారు. రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉండడం మా దౌర్భాగ్యం అంటున్నారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నావ్. తెలంగాణ విద్యార్థులు నీ కంటికి కనిపించడం లేదా..., జెన్ జీ అంటూ డిల్లీలో ధర్నాలు చేస్తున్న రాహుల్ గాంధీకి ఈ పాలిటెక్నిక్ విద్యార్థులు కనిపించడం లేదా, జెన్ జీ రోడ్డెక్కి పోరాడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. డిల్లీకి ఒకనీతి.. తెలంగాణకు మరో నీతా రాహుల్ గాంధీ. రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి విద్యారుల కోసం పోరాడాలి. డిల్లీ తరహాలో విద్యార్థులు తిరగడబడక ముందే.... డిల్లీ తరహా ఉద్యమాలు జరగక ముందే... రాహుల్ గాంధీ వెంటనే జోక్యం చేసుకోవాలి. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు' అని హెచ్చరించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు స్పష్టం చేశారు. వరంగల్‌లో పాలిటెక్నిక్ విద్యార్థులను కలవకుండా మాజీ మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవితలను, బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ సర్కార్ అరెస్ట్ చేసి సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించింది. ఈ క్రమంలో హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోంది. దానికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరిస్తూ.. రాహుల్ గాంధీ వెంటనే జోక్యం చేసుకొని ఇక్కడికి రావాలి.. ఈ విద్యార్థులతో మాట్లాడండి.. ఆనాడు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఏమైందో ఒక్కసారి రివ్యూ చేయాలని కోరుతున్నాం. లేదంటే వేలాది మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఢిల్లీకి కదం తొక్కుతరు.. ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడిస్తారని హెచ్చరించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలున్నాయి.. ఎన్ని రోజులు ఆపుతవ్.. అటు పిల్లలను అన్నం పెట్టకుండా గోస పెడుతున్నవ్. ఇయ్యాళ్ల మమ్మల్ని గోస పెడుతున్నవ్.. నువ్వు.. ఏందీ అరెస్టులు.. అంటే ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కుండదా.. అని అడిగారు.

## మాది ఓట్లు చీల్చే పార్టీ కాదు

ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఆయన హైదరాబాద్‌లో జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. యూపీలో ఎంఐఎం సంస్థాగతంగా మునుపటి కంటే చాలా పుంజుకుందని అన్నారు. ఈసారి గతంలో కంటే అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏ స్థానాల్లో, ఎంతమంది అభ్యర్థులను నిలబెడతామనే వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని అసదుద్దీన్ ఒవైసీ వెల్లడించారు. ఏఐఎంఐఎం పార్టీపై నిరంతరం ఓట్లు చీల్చే పార్టీ అంటూ వస్తున్న ఆరోపణలను అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి అసత్య ప్రచారాల ద్వారా ఎన్డీయే అధికారంలోకి వస్తుందనే భ్రమలను కల్పించేందుకు ప్రత్యర్థి పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. కొందరు నాయకులు వల్లించే లౌకికవాదానిక క్షేత్రస్థాయి వాస్తవాలకు ఎలాంటి సంబంధం లేదని అసదుద్దీన్ ఒవైసీ ఎద్దేవా చేశారు. ప్రజలు ఇప్పుడు తమ స్వంత రాజకీయ నాయకత్వాన్ని బలపరుచుకోవాలనే నిశ్చయంతో ఉన్నారని, ఏఐఎంఐఎం ఓ బలమైన ప్రత్యామ్నాయంగా మారుతోందని అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించారు. బిహార్ ఎన్నికల ఫలితాలు ఈ ఆలోచనకు మరింత బలాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. రాబోయే ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఎంఐఎం నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా విజయం సాధిస్తారని అసదుద్దీన్ ఒవైసీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## చిలకలూరిపేట రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర విచారం

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్ బస్సుల తనిఖీలు ముమ్మరం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. చిలకలూరిపేట సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ.. మృతుల కుటుంబాలకు పల్లా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, ప్రయాణికుల భద్రతా ప్రమాణాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని పల్లా శ్రీనివాసరావు ఆకాంక్షించారు. చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోడ్డు ప్రమాద మృతదేహాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. ప్రమాద ఘటనపై పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఆటో డ్రైవర్లకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరుతుంది

రోజూ అయ్యే ఖర్చుతో పోలిస్తే ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ వ్యయం తగ్గే అవకాశం ఉండటంతో ఆటో డ్రైవర్లకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరనుంది. రూ.200 కోట్ల నిధులతో 18,766 ఆటోలను ఎలక్ట్రిక్‌గా మార్చే ప్రక్రియను ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి.. అంతర్జాతీయ స్థాయి శిక్షణతో వారిని ఒలింపిక్స్ వేదిక వరకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ.. దక్షిణ కొరియాలోని ప్రతిష్ఠాత్మక 'కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (కేఎన్‌ఎస్‌యూ)'తో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం 'ఎక్స్' వేదికగా కీలక అంశాలను ఆయన పంచుకున్నారు. ప్రపంచ స్థాయి క్రీడా శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్ తదితర రంగాల్లో ఈ భాగస్వామ్యం దోహదపడుతుందన్నారు. తెలంగాణ క్రీడా ప్రతిభకు ప్రపంచస్థాయి శిక్షణ, క్రీడా విజ్ఞానం, అత్యుత్తమ శిక్షణ విధానాలను అనుసంధానించే వారధిగా ఈ భాగస్వామ్యం నిలుస్తుందన్నారు. అథ్లెట్ ట్రైనింగ్, స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్ ఎడ్యుకేషన్‌లో కేఎన్‌ఎసయూ అనుభవాన్ని తెలంగాణ యువ క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గత దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా తాను, కేఎన్‌ఎసయూ ఉన్నత ప్రతినిధి బృందంతో సమావేశమైన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. కేఎన్‌ఎస్‌యూ అధ్యక్షుడు మూన్ వోన్-జే సహా ఉన్నతస్థాయి ప్రతినిధులతో అప్పట్లో విస్తృత చర్చలు జరిపినట్లు తెలిపారు. ప్రతిపాదిత యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో, కేఎన్‌ఎసయూ భాగస్వామ్యంపై ఆ సందర్భంగా చర్చలు జరిగాయని, ఇప్పుడు అవి ఎంవోయూ రూపంలో కార్యరూపం దాల్చాయని వెల్లడించారు.

32 పతకాల్లో 16 కేఎన్‌ఎస్‌యూకే..

ప్రపంచ క్రీడా రంగంలో కేఎన్‌ఎస్‌యూకు ఉన్న ప్రాధాన్యాన్ని పారిస్ ఒలింపిక్స్ ఫలితాలు చాటి చెబుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా సాధించిన 32 పతకాల్లో 16 పతకాలు కేఎన్‌ఎసయూలో శిక్షణ పొందిన క్రీడాకారులే సాధించారని తెలిపారు. అదే తరహా క్రీడా నైపుణ్యం, అత్యుత్తమ ప్రదర్శన సంస్కృతిని తెలంగాణలోనూ తీసుకురావాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ కీలక భాగస్వామ్యానికి కృషి చేసిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఆ శాఖ అధికారులు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రతినిధులను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ప్రపంచ క్రీడా ప్రమాణాలను తెలంగాణ యువ క్రీడాకారులకు చేరువ చేసేందుకు ఈ ఒప్పందం కొత్త అవకాశాలను తెరుస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్ 2036 ఒలింపిక్స్ వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో తెలంగాణ కూడా అందుకు సిద్ధమవుతోందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన క్రీడా ఈవెంట్‌కు ఆతిథ్యమివ్వడమే కాకుండా.. భారత్‌కు గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యమన్నారు

క్రీడా విద్య, పరిశోధనలో భాగస్వామ్యం..

యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (కేఎన్‌ఎస్‌యూ) మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా.. ఇరు విశ్వవిద్యాలయాలు క్రీడా విద్య, స్పోర్ట్స్ సైన్స్, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలు, అధ్యాపకుల అభివృద్ధి, విద్యార్థుల మార్పిడి, అత్యున్నత స్థాయి క్రీడాకారుల శిక్షణ, పనితీరు మెరుగుదల వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకోనున్నాయి. ఒప్పందంలో భాగంగా అకడమిక్ కార్యక్రమాలు, పాఠ్య ప్రణాళికల అభివృద్ధి, నాణ్యతా ప్రమాణాల మెరుగుదల వంటి అంశాల్లో ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రొఫెషనల్ సిబ్బంది పరస్పర మార్పిడి ద్వారా అంతర్జాతీయ అనుభవాన్ని పంచుకునే అవకాశం కలుగుతుంది. అత్యున్నత స్థాయి క్రీడాకారుల పనితీరును మెరుగుపరచడంలో స్పోర్ట్స్ సైన్స్ కీలకంగా మారుతున్న నేపథ్యంలో ఈ శిక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. స్పోర్ట్స్ సైన్స్, కోచింగ్, అథ్లెట్ డెవలప్‌మెంట్, పనితీరు మెరుగుదల వంటి అంశాల్లో ఇరు విశ్వవిద్యాలయాలు తమ అనుభవం, నైపుణ్యాలను పరస్పరం పంచుకోనున్నాయి. కాన్ఫరెన్సులు, సెమినార్లు, శిక్షణా కార్యక్రమాలు, నిపుణుల పరస్పర సందర్శనలు, ఉత్తమ అంతర్జాతీయ విధానాల మార్పిడి ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఒప్పందంలో ఉద్దేశించారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తనిఖీలు చేపట్టాలి

బాధితులంతా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా పోలీసులు తెలిపారు. వీరంతా ప్రకాశం జిల్లా కొండమంజులూరులో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది.

పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, సత్య కుమార్ స్పందించారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం, పలువురు గాయపడటంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆటోను ఢీకొని ఏడుగురు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారులకు ఫోన్ చేసి ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన వారు చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా అధికారులు వివరించారు. తీవ్రంగా గాయపడిన వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మంత్రి లోకేశ్ తీవ్ర విచారం..

'పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఒకే ఊరికి చెందిన వారు పుట్టినరోజు వేడుకలకు వెళ్లొస్తూ ప్రాణాలు కోల్పోవడం కలచివేసింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని లోకేశ్ పేర్కొన్నారు.

తక్షణ చర్యలకు హోంమంత్రి ఆదేశం..

చిలకలూరిపేట రోడ్డు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పల్నాడు జిల్లా అదనపు ఎస్పీకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, బస్సు వేగం, డ్రైవింగ్ నిర్లక్ష్యం సహా అన్ని కోణాల్లో విచారణ చేయాలన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రైవేటు ట్రావెల్స్ వాహనాల రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు హోంమంత్రి అనిత ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మెరుగైన వైద్య సేవలకు సత్యకుమార్ ఆదేశం..

ఈ ఘటనపై ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూడా స్పందించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.

పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద గురువారం తెల్లవారుజామున 5:30 గంటల ప్రాంతంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఆటోను ఢీ కొట్టిన ఘటనలో ఏడుగురు మరణించగా.. మరో 8 మందికి గాయాలయ్యాయి. ఈ ప్రమాద ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా.. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఆర్ ఌ బి శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి,జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎం.పీ.లావు శ్రీ కృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు లు దిగ్భ్రాంతి చెందారు. ఒకే గ్రామానికి, ఒకే కుటుంబానికి చెందిన పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందజేయాలని స్థానిక అధికారులను, వైద్యులను ఆదేశించారు. రహదారులపై తరచూ ఇటువంటి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడం, అమాయకులు బలైపోవడం ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రయాణాల వేళ ప్రజలు, వాహనదారులు వేగ పరిమితులు పాటిస్తూ మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ ప్రమాద ఘటనపై అధికారులను ఆరా తీశారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తనిఖీలు చేపట్టాలని సూచించారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# 2014-19 మధ్య బాబు బీసీలకు ఒక్క రాజ్యసభ సీటూ ఇవ్వలేదు

వైఎస్ జగన్ ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చాడు. కోర్టులు కొట్టేసినా, బీసీలకు ఆ మేరకు రాజకీయంగా ప్రోత్సాహం ఇవ్వాలని మాకు మేముగా నిర్ణయం తీసుకుని, 34 శాతమే కాదు.. అంతకంటే ఎక్కువ పదువులు ఇచ్చి, మా చిత్తశుద్ధిని చాటుకున్నాం' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు. చంద్రబాబు బీసీల బతుకులను బుగ్గిపాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. హైకోర్టులు, సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని తెలిసి, ఇదే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టేసిందని తెలిసి కూడా బీసీ రిజర్వేషన్లు పేరిట మరోసారి చంద్రబాబు మహా డ్రామాకు దిగాడని విమర్శించారు. మళ్లీ కోర్టుకు పోయి అడ్డుకోవద్దంటూ కపట నాటకాలు ఆడుతున్నాడని.. కోర్టుకు పోయేది ఆయనే, కొట్టి వేయించేదీ ఆయనే, మళ్లీ దొంగ ఏడుపులు ఏడ్చేదీ ఆయనేనంటూ ధ్వజమెత్తారు. ప్రస్తుతం చంద్రబాబు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన పథకాలను ఆపేయడంతో పాటు సూపర్ సిక్స్, సూపర్‌సెవెన్ హామీలను చెత్త బుట్టలో వేసి బీసీల బతుకులను బుగ్గిపాలు చేస్తున్నాడని మండిపడ్డారు. రాజకీయంగా బీసీల ఎదుగుదలను ఓర్చుకోలేక, వారి మీద అక్రమ కేసులు పెట్టి, జైల్లో పెట్టే కార్యక్రమం చేస్తున్న చంద్రబాబుకు బీసీల మీద ప్రేమ ఉందంటే ఎవరైనా నమ్ముతారా అంటూ విమర్శించారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇచ్చింది మేమే

'2019లో మేం అధికారంలోకి వచ్చిన తర్వాత జీవో నంబర్ 176 ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చి, ఎన్నికలకు సిద్ధం అయ్యాం. కానీ చంద్రబాబు తన పార్టీ నాయకుడు, తన ప్రభుత్వంలో ఏపీ స్టేట్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్న బిర్రు ప్రతాపరెడ్డి ద్వారా హైకోర్టులో, సుప్రీంకోర్టులో కేసు వేయించాడు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నందుకు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కొట్టేస్తున్నామని హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టులు, సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని తెలిసి, ఇదే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టేసిందని తెలిసి కూడా చంద్రబాబు మరోసారి మహా డ్రామాకు దిగాడు. పైగా మళ్లీ కోర్టుకు పోయి అడ్డుకోవద్దంటూ కపట నాటకాలు ఆడుతున్నాడు. కోర్టుకు పోయేది ఆయనే, కొట్టివేయించేదీ ఆయనే, మళ్లీ దొంగ ఏడుపులు ఏడ్చేదీ ఆయనే. బీసీల అభ్యున్నతి విషయంలో ఛాంపియన్ ఎవరైనా ఉన్నారంటే.. అది కేవలం వైఎస్సార్‌సీపీ మాత్రమే.

అప్పుడు బీసీలకు పథకాలే పథకాలు..

వివిధ డీబీటీ పథకాల ద్వారా బీసీల ఖాతాల్లోకి నేరుగా రూ.1.30 లక్షల కోట్లు పంపించాం. నాన్ డీబీటీతో కలిపి కేవలం బీసీలకే రూ.1.82 లక్షల కోట్లు అందించాం. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, పెన్షన్ కానుక, చేయూత, ఆసరా, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, వాహనమిత్ర, చేదోడు, తోడు, కళ్యాణమస్తు, షాదీ తోఫా, సున్నా వడ్డీ వంటి పథకాల ద్వారా ఈ ప్రయోజనం బీసీ కుటుంబాలకు చేరింది. ఇవన్నీ ఒక్క వైఎస్సార్‌సీపీ.. ఓన్లీ జగన్ హయాంలోనే జరిగాయి. అప్పట్లో బీసీలకు చేసిన అభివృద్ధి చెబుతుంటే రోమాలు నిక్క'దుస్తున్నాయి. కానీ ఇప్పుడు చంద్రబాబు బీసీల బతుకుల్ని బుగ్గిపాలు చేస్తున్నాడు. ఈ పథకాలన్నింటినీ ధ్వంసం చేశాడు.

# ఆ జిల్లా ఎమ్మెల్యేలతో హరీశ్ రావు సీక్రెట్ మీటింగ్.. కేసీఆర్‌కు వెన్నుపోటుకు కుట్ర

కేటీఆర్ అందుబాటులో లేకపోవడంపై ఆమె తీవ్ర తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పండుగ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత, సోదరుడి వ్యవహార శైలిపై మనస్తాపం చెందారు. "గత ఏడాది రాఖీ పండుగ సమయంలో ఆయన నగరంలో లేకుండా వెళ్లిపోయారు. కానీ ఈసారి ఏకంగా దేశంలోనే లేకుండా పారిపోయారు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పండుగ రోజున అన్నకు రాఖీ కట్టలేకపోవడంపై తన ఆవేదనను వెళ్లగక్కారు. కుటుంబంలోనూ, రాజకీయాల్లోనూ జరుగుతున్న పరిణామాల పై స్పందిస్తూ.. "ఒక ఆడబిడ్డగా నాక్కూడా ఆత్మగౌరవం ఉంటుంది. ఆయన ప్రవర్తించిన తీరుతో నేను కూడా చాలా హర్ట్ అయ్యాను" అని పేర్కొన్నారు. రాఖీ పండుగ అనేది పవిత్రమైన రక్తసంబంధానికి సంకేతమని, దానిని రాజకీయాలతో ముడిపెట్టకూడదని హితవు పలికారు. "రాఖీ అంటే రక్తసంబంధం.. రాజకీయం కాదు" అని ఆమె స్పష్టం చేశారు. కాగా, రాఖీ పండుగ పూట కవిత చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకునేందుకు, కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచేందుకు హరీశ్ రావు కుట్రలు చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. గురువారం బంజారాహిల్స్‌లోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఇటీవలే మెదక్ ఎమ్మెల్యేలతో హరీశ్ రావు మీటింగ్ పెట్టారని ఈ మీటింగ్‌లో కేసీఆర్ ఎన్టీఆర్‌లా పెద్ద మనిషి. కానీ ఆయన కొడుకు వారసత్వం ఇవ్వడం సరికాదని హరీశ్ రావు అన్నట్లు ఆ మీటింగ్‌లో ఉన్న ఒక ఎమ్మెల్యేనే నాకు ఈ విషయం చెప్పారని కవిత ఆరోపించారు. ఎన్టీఆర్ పేరు తీసుకున్నారంటే గుంటనక్క వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమైందని హరీశ్ రావును ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా తన హస్తగతం చేసుకొని ఆ తర్వాత బీజేపీ సపోర్ట్ తీసుకోవాలని కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. బీజేపీతో హరీశ్ రావు మిలాఖత్ ఉందని చెప్పటానికి నా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. రాజ్ పుష్ప ఓపెన్ స్కై విల్లాస్‌లో ఒక ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు వచ్చినప్పుడల్లా ఆయనకు పసుపు, మిరియాలు కలిపిన పాలు వెళ్తుంటాయని ఆ రోజు హరీశ్ రావు పూర్తిగా తన కార్యక్రమాలను రద్దు చేసుకోని ఆయనతో మీటింగ్ పెడతారని కవిత ఆరోపించారు. తాను ఇప్పుడు బీఆర్ఎస్‌లో లేనని ఆ పార్టీ ఎలా పోయినా నాకు సంబంధం లేదు. కానీ తిన్నింటి వాసాలు లెక్కపెట్టే గుంటనక్క గురించి తెలియాలని ఈ విషయాలన్నీ చెబుతున్నానన్నారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రితో కచ్చితంగా హరీశ్ రావుకు లాలూచీ ఉందన్నారు. అందువల్లే తెలంగాణ ప్రయోజనాలను ముఖ్యమంత్రి తాకట్టు పెడుతున్నప్పటికీ బీఆర్ఎస్ మాట్లాడటం లేదని విమర్శించారు. కొద్ది రోజుల క్రితమే లండన్‌లో సీఎంరేవంత్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మీటింగ్ జరిగిందన్నారు. నిజంగా లండన్‌లో ఈ ఇద్దరి మధ్య లాలూచీ లేకపోతే హరీశ్ రావుపై క్విడ్ ప్రో కో కేసు నమోదు చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఇక ఆంధ్రావాళ్లతో కేటీఆర్‌కు వ్యాపార సంబంధాలు, దోస్తులు ఉండటంతో ఆయన మాట్లాడటం లేదని కవిత ఆరోపించారు. ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరీశ్ రావు కార్పొరేట్ సంస్థలతో పాల వ్యాపారం చేశారని ఒక్క నారాయణ, చైతన్య కాలేజ్ లకే నెలకు 5 కోట్ల చొప్పున 8 ఏళ్లుగా 960 కోట్ల వ్యాపారం చేశారని ఆరోపించారు. ఇంకా కార్పొరేట్ హాస్పిటల్స్ కిమ్, కామినేని, యశోద వంటి హాస్పిటల్స్ తోనూ పాల వ్యాపారం చేశారన్నరు. ఆరోగ్య శాఖ మంత్రిగా ఉంటూ ఇలా ఆంధ్రావాళ్లతో పాల వ్యాపారం చేయటం క్విడ్ ప్రో కో కాదా అని ప్రశ్నించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ వ్యవస్థీకృత అవినీతికి పాల్పడిందని, పాల వ్యాపారం ఒకరికి, రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒకరికి, ఇసుక వ్యాపారం ఒకరికి అన్నట్లు పంచుకొని దోచుకున్నారని ఆరోపించారు.

# మంగళగిరిలో మోడరన్ రైతు బజార్.. శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరో కీలక ముందడుగు వేశారు. మంగళగిరి పట్టణంలోని నిడమర్రు రైల్వే గేట్ సమీపంలో రూ.18.55 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న అత్యాధునిక 'మోడరన్ రైతు బజార్' నిర్మాణ పనులకు ఆయన గురువారం భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు. సుమారు 5.90 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించనున్నారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తోంది. స్థానిక ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ రిటైల్, హోల్ సేల్ కూరగాయల మార్కెట్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శ్రీకారం చుట్టారు. మొత్తం 71,925 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందులో రిటైల్ మార్కెట్ విభాగంలో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల కోసం 54 స్టాళ్లను కేటాయించారు. అలాగే, హోల్ సేల్ మార్కెట్ విభాగంలో 23 దుకాణాలు, 18 అన్‌లోడింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు కోల్డ్ స్టోరేజీ, కూరగాయలు ప్రక్షాళన కేంద్రాలు, క్యాంటీన్, వాహనాల పార్కింగ్ వంటి అత్యాధునిక సదుపాయాలను ఇక్కడ కల్పించనున్నారు. శంకుస్థాపన కార్యక్రమం నిమిత్తం విచ్చేసిన మంత్రి లోకేశ్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, మార్కెట్ నమూనాను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. వ్యక్తం చేశారు. తర్వాతి తరం ఆలోచనలను అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక అద్భుతమైన చొరవ అని ఆయన కొనియాడారు. ప్రస్తుత యువత ఆశలు, లక్ష్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, వారి నూతన ఆలోచనలను తెలుసుకోవడం నాయకులకు ఎంతో అవసరమని లోకేశ్ అన్నారు. యువత ఆకాంక్షలను సరిగ్గా అర్థం చేసుకుని, వారికి ఉపయోగపడే కార్యక్రమాలను రూపొందించడానికి ప్రజాప్రతినిధులు వారితో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. యువతతో జరిగే ఇటువంటి ఆసక్తికరమైన, లోతైన భావాల మార్పిడి కార్యక్రమాల కోసం తాను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. మరోవైపు, లోకేశ్ అభినందనలపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందిస్తూ... నారా లోకేశ్ దార్శనికత, ఆలోచనల నుంచి ప్రేరణ పొందే తాము ఈ 'జెన్ జీ' సమావేశాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవతరం యువత ఆలోచనలు, వారి ఆకాంక్షలు, ప్రభుత్వంపై వారి అంచనాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఇద్దరు ఇంటి కన్నం దొంగలు అరెస్ట్

## 15 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం






**కర్నూలు క్రైమ్, ఆగస్టు 27, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు నగరంలోని శ్రీనివాసనగర్‌లో జరిగిన ఇంటి దొంగతనాల కేసులను పోలీసులు ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి 15 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి ఆభరణాలతో పాటు నేరానికి ఉపయోగించిన క్వాలిస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట మధ్యలో హోసన్న మందిర్ సమీపంలోని శ్రీనివాసనగర్‌లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సమీపంలో నివాసముంటున్న సెకండ్ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ మహేష్ ఇంట్లో, ఆయన పక్కనే నివసించే రిటైర్డ్ ఆర్ఎస్ఐ సుబ్బయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువాలను పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదును అపహరించారు. బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, సీఐ విక్రమ్ సింహ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీనివాసులు, పీసీలు సుబ్బారాయుడు, మురళి, శ్రీనివాసులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు ఇతర సమాచారాన్ని సేకరించారు. ఈ క్రమంలో దొంగతనాలకు పాల్పడిన వారు హైదరాబాద్‌కు చెందిన సర్ఫరాజ్, ఖుర్రం అలీ, షనవాజ్‌గా గుర్తించారు. వారి ఫోన్ డేటాను సేకరించి నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో నిందితుల కదలికలు కర్నూలు ఔటర్ రింగ్ రోడ్డులో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో సర్ఫరాజ్, షనవాజ్, ఖుర్రం అలీ ముగ్గురూ ఆదివారం దొంగతనాల కోసం కర్నూలుకు వచ్చినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. శివారు ప్రాంతాల్లో తిరుగుతూ ఇళ్ల తాళాలు పగులగొట్టి రెండు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. దొంగిలించిన నగలను విక్రయించేందుకు బెంగళూరు వెళ్తున్న సమయంలో పోలీసులు వారిని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి 15 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి నగలు, నేరానికి ఉపయోగించిన క్వాలిస్ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సిద్దిపేట, అడ్డాకల్, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటికే 10కు పైగా దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.

# ఎస్సీ వర్గాలకు ప్రభుత్వ ఫలాలు నూటికి నూరుశాతం అందించాలి

-అధికారులు,పోలీసులు ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి

-రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్





**నెల్లూరు,ఆగస్టు 27,(సిమ కిరణం న్యూస్):** నెల్లూరు జిల్లాలో షెడ్యూల్డు కులాల అభివృద్ధికి, ఆయా వర్గాలకు కేటాయించిన సంక్షేమ,అభివృద్ధి ఫలాలను నూటికి నూరుశాతం అందేలా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యులు శ్రీపతిబాబు, మెక్కల బిక్షం, రామాజనమ్మ,సెక్రటరీ చిన్నరాముడుతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ డా. అజితా వేజండ్ల అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లాలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వివిధ సంక్షేమ పథకాల కేటాయింపులో ఎస్సీ వర్గాలకు దామాషా ప్రకారం ప్రయోజనాలు అందుతున్నాయా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, అట్రాసిటీ కేసుల పురోగతి, పలు కేసుల్లో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై ఎస్సీ కమిషన్ చైర్మన్,సభ్యులు కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఆయా వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాల్లో ప్రత్యేక వాటా కేటాయించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు కేటాయించి, ఆయా వర్గాలు సామాజిక, రాజకీయ,ఆర్థిక,విద్యా రంగాల్లో అభివృద్ధి సాధించేలా అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు.ప్రధానంగా పోలీసులు దళితులను గౌరవించి,వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.వివిధ కేసుల్లో న్యాయం జరగక బాధితులు ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారని,ప్రతి కేసులోనూ పోలీసులు మానవతా దృక్పథంతో వ్యవహరించి,నిరుపేద దళితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ జనాభా అధికంగా ఉందని,వారి సంక్షేమానికి ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వ్యవసాయం, విద్య, ఉద్యోగ రంగాల్లో ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న అన్ని పథకాలు నిబంధనల మేరకు ఎస్సీ,ఎస్టీలకు దక్కేలా ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కమిషన్ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ డా. అజితా వేజండ్ల మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను ప్రత్యేకంగా విచారించి, త్వరితగతిన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొంతమంది బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని ఎస్పీకి, కమిషన్ సభ్యుల సమక్షంలో వివరించగా, వారికి అండగా ఉంటామని, బాధితులు స్వయంగా తనను కలవాలని ఆమె భరోసా కల్పించారు. అన్ని పోలీసు స్టేషన్లలోనూ ఎస్సీ బాధితుల కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.తొలుత వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎస్సీ జనాభా వాటా కేటాయింపు,ఆయా వర్గాల అభివృద్ధికి చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం జిల్లాలో నమోదైన కేసులను బాధితుల సమక్షంలో చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమిషన్ చైర్మన్ పోలీసులను ఆదేశించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్,కమిషన్ సభ్యులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ సాదరంగా స్వాగతం పలికారు.ఈ సమావేశంలో రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ సెక్రటరీ చిన్నరాముడు,జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు,ఎఎస్పీ సౌజన్య,డిఆర్వో విజయ్‌కుమార్,సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, జిల్లాస్థాయి అధికారులు, ఆర్డీవోలు,పోలీసు అధికారులు,తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ ఓ వరం లాంటిది : ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ రఘురాం రెడ్డి



**డోన్ టౌన్, ఆగస్టు 27,(సీమ కిరణం న్యూస్):** ఓపెన్ స్కూల్ బడి మానేసిన విద్యార్థులకు ఓ వరం లాంటిది అని ఓపెన్ స్కూల్ నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ రఘురామి రెడ్డి అన్నారు, స్థానిక డోన్ కొత్తపేట జడ్పీ హై స్కూల్ లో గురువారం ఉదయం ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ల పై ఓపెన్ స్కూల్ అవగాహన ర్యాలీనీ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రామ నరసప్ప అధ్యక్షత నిర్వహించిన అనంతరం జడ్పీ హై స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ రఘురామి రెడ్డి, డోన్ యం ఈ ఓ ప్రభాకర్ లు మాట్లాడుతూ పాఠశాలలో ఓపెన్ స్కూల్ ద్వారా యస్ యస్ సి, ఇంటర్ కోర్స్ లలో పాస్ అయిన తర్వాత వారీ సర్టిఫికెట్ అన్నింటికి ఎలిజిబుల్ అని,14 సంవత్సరాల ఉన్నవారు డైరెక్ట్ గా 10 వ తరగతి లో చేర వచ్చును,15 సంవత్సరాలు పూర్తి చేసిన వారినీ ఇంటర్ లొ చేర వచ్చు5ను, ఇంటర్, యస్ యస్ పి లలో పాస్ సర్టిఫికెట్లను ఆంధ్రా ప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగలలో అర్హులు అనీ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కేంద్రాల్లోలలో ఆయాలు, పొదుపు మహిళలకు ఓపెన్ స్కూల్ ద్వారా పూర్తి చేయడం అవకాశం కల్పిస్తుందని, కావున ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ రఘురామి రెడ్డి, యం ఈ ఓ ప్రభాకర్ లు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాన్ భాష, లోకనాథ్ రెడ్డి, నారాయణ, జయప్రద, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# లోకాయుక్త జస్టిస్ టి. మల్లికార్జున రావుకు ఘన స్వాగతం పలికిన కల్లూరు ఎమ్మార్వో ఆంజనేయులు



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 27, (సీమకిరణం న్యూస్) :** స్థానిక రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ టి. మల్లికార్జున రావును కల్లూరు ఎమ్మార్వో ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ లోకాయుక్త జస్టిస్ టి. మల్లికార్జునరావుకు ఘన స్వాగతం

మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, ఎస్పీ, జేసీ, ఎమ్మార్వో




**కర్నూలు ప్రతినిధి , ఆగస్టు 27, (సీమకిరణం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ టి. మల్లికార్జున రావు పర్యటన సందర్భంగా కర్నూలులోని రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్లు లోకాయుక్తను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. అలాగే కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు కూడా లోకాయుక్తను కలిసి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్యటన కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, రెవెన్యూ మరియు పోలీసు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభోత్సవం







**కర్నూలు వైద్యం, ఆగస్టు 27 , (సీమకిరణం న్యూస్):** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి న్యూ డయాగ్నొస్టిక్ బ్లాక్‌లోని 3వ, 4వ అంతస్తుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్ను సోమవారం, ఆగస్టు 31న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా వర్చువల్ విధానంలో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో క్రిటికల్ కేర్ బ్లాక్‌లో జరుగుతున్న ప్రారంభోత్సవ ఏర్పాట్లు, ఇతర పనులను ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. నూతన క్రిటికల్ కేర్ బ్లాక్ అందుబాటులోకి రావడంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం కలుగుతుందని సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు సిఎస్ ఆర్ ఎమ్ ఓ డా. పి. పద్మజ, డిప్యూటీ సిఎస్ ఆర్ ఎమ్ ఓ డా. వి. పద్మజ, ఆర్ ఎమ్ ఓ డా. వెంకట రమణతో పాటు ఇతర ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

ఎస్సై అనిల్ కుమార్



**ప్యాపిలి ఆగస్టు 27 (సీమ కిరణం న్యూస్) :** పాఠశాల ఆవరణలో మద్యం సేవిస్తే సహించేది లేదని జలదుర్గం ఎస్సై అనిల్‌కుమార్ హెచ్చరించారు. ప్యాపిలి మండలం జలదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్కసానికుంట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రాత్రి వేళల్లో కొందరు మద్యం సేవిస్తున్నారనే సమాచారం అందడంతో ఎస్సై అనిల్‌కుమార్ గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్‌కుమార్ మాట్లాడుతూ బడి అంటే గుడితో సమానం. పవిత్రమైన పాఠశాల ఆవరణలో ఎవరైనా మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. పాఠశాల ప్రాంగణాన్ని అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించకుండా గ్రామ ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

# వాతావరణ మార్పులకు ప్రత్యామ్నాయ పంటలే మార్గం

తక్కువ నీటితో అధిక దిగుబడి..

ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలి

వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాష





**వెల్దుర్తి, ఆగస్టు 27, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు పంట నష్టాలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాష సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి మండలం సిద్ధనగట్టు గ్రామ రైతులకు జొన్న రకం యన్ టీ జె -5 విత్తనాలను జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ పథకం ద్వారా ఉచితంగా పంపిణీ చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జొన్న, ఉలవలు, సజ్జలు, కుసుమ వంటి తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం, రైతుల ఆదాయాన్ని కాపాడటం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది సూచనలు పాటిస్తూ సకాలంలో విత్తనాలు విత్తుకోవాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు పీ.ఎం.డి.ఎస్. పద్ధతిలో విత్తన గుళికల ద్వారా విత్తుకోవడం వల్ల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. పంటల బీమా నమోదు చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు కూడా చేయించుకోవాలని స్పష్టం చేశారు. పంటల బీమా చేయించుకున్నప్పటికీ పంట నమోదు చేయించుకోకపోతే బీమా పథకం వర్తించదని పేర్కొన్నారు. కావున రైతులందరూ తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి పంటల బీమాతో పాటు పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాష సూచించారు. ఈ కార్యక్రమంలో మాలినిదేవి, సంధ్యారాణి, అజయ్ భార్గవ్, గ్రామ వ్యవసాయ సహాయకులు అరుణ్ కుమార్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు సౌర ఫలకాల ఏర్పాటు



**కర్నూలు, ఆగస్టు 27, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో విద్యుత్ శాఖ ఈఈ, కర్నూలు మరియు డిప్యూటీ ఈఈ, ఓఎస్‌డీ, కర్నూలు వారి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు సౌర ఫలకాల ఏర్పాటు, అలాగే డిజిటల్ చెల్లింపులపై నిర్వహణ, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు సౌర ఫలకాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన వినియోగదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే విద్యుత్ బిల్లుల చెల్లింపుల్లో డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించాలని సిబ్బందికి సూచించారు. వినియోగదారులకు డిజిటల్ చెల్లింపుల విధానంపై అవగాహన కల్పించి, సులభమైన, పారదర్శకమైన సేవలు అందించాలని నిర్వహణ సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలంలో ఎంఆర్‌పీఎస్--ఎంఎస్‌పీ నూతన గ్రామ కమిటీల ఏర్పాటు










**వెల్దుర్తి, ఆగస్టు 27, (సీమకిరణం న్యూస్):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో గత రెండు రోజులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్), మాదిగ స్టూడెంట్ పవర్ (ఎంఎస్‌పీ) నూతన గ్రామ కమిటీల ఏర్పాటు కార్యక్రమం కొనసాగింది. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ స్టూడెంట్ పవర్ మండల మాజీ నాయకుడు ఎన్. గిడ్డయ్య మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల ఇన్‌చార్జి పాముల కుమార్ మాదిగ, కళామండలి నాయకుడు విజయ్ మాదిగ పాల్గొని నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల సాధన, సామాజిక సమానత్వం, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి సంఘటిత శక్తిని మరింత బలోపేతం చేసి, రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకునే దిశగా ముందుకు సాగాలని సూచించారు. యువత, మహిళలు, ప్రతి కుటుంబాన్ని ఉద్యమంలో భాగస్వామ్యం చేసి సామాజిక గౌరవం, సమానత్వం, విద్య, ఉపాధి, రాజకీయ సాధికారత కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు తెలిపారు. వెల్దుర్తి మండలంలోని సుదేపల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దానమయ్య, ఈశ్వరయ్య, పేరిముల గ్రామ కమిటీ అధ్యక్షులుగా రామకృష్ణ, ఏసన్నలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా ఏర్పడిన ఎంఆర్‌పీఎస్--ఎంఎస్‌పీ గ్రామ కమిటీలు ఉద్యమాన్ని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసి, అణగారిన వర్గాలకు సమానత్వం, ఆత్మగౌరవం, రాజ్యాధికారం సాధించే దిశగా ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.

# మంత్రి ఆనంను మర్యాదపూర్వకంగా కలిసిన ఫయాజ్ అహ్మద్



**నెల్లూరు, సిటీ , ఆగస్ట్ 27(సీమ కిరణం న్యూస్)::** రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ను గురువారం నెల్లూరు నగరంలోని సంతపేటలో ఆయన నివాసంలో ఏఎస్ పేట లోని శ్రీ ఖాజా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గా వంశస్థుడు ఎస్ జి ఎన్ ఫయాజ్ అహ్మద్, మండల నాయకులు నరసింహ రెడ్డి, జిలాని భాష లు మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల జరిగిన దొరసానమ్మ గంధ మహోత్సవ తీర్థ ప్రసాదాలను అందజేశారు. వచ్చేనెల 8వ తేదీ జరగనున్న హజరత్ నాయబ్ రసూల్ వారి గంధం మహోత్సవానికి సంబంధించి చర్చించుకున్నారు. గంధ మహోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గంధం మహోత్సవాలు బాగా నిర్వహించాలని మంత్రి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో దర్గా వంశస్థులు షకీల్ అహ్మద్, అబ్దుల్లా పాషా, మసూద్, మాజీ ఎంపీటీసీ షేక్ షబ్బీర్ భాష, మైనార్టీ నాయకుడు రషీద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల పైచదువులకు భరోసా.. ఇలా బంపర్ రిటర్న్స్.. 21 ఏళ్లు వచ్చే వరకు చేతికి రూ. 20 లక్షలు!

భారత్‌లో ద్రవ్యోల్బణం అంతకంతకూ పెరిగిపోతోంది. అన్ని ఖర్చులూ పెరిగిపోతున్నాయి. పిల్లల చదువుల ఖర్చులు కూడా ప్రతి సంవత్సరం 7 నుంచి 10 శాతం పెరుగుతున్నాయి. మరోవైపు క్షీణిస్తున్న రూపాయి విలువ కూడా దీనికి అదనం అని చెప్పొచ్చు. ఒకప్పటితో పోల్చితే పిల్లల ఉన్నత చదువుల ప్రణాళిక ఇప్పుడు ఇంకా క్లిష్టంగా మారింది.మయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిడీల్స్ చూడండిసమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని %భూష్ట్రశీఅవ% 15 గెలుచుకోండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!డీల్స్ చూడండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!అమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపు: ద్రవ్యోల్బణం ప్రతి నెలా పెరుగుకుంటూ పోతున్న తరుణంలో పిల్లల చదువులు కూడా భారంగా మారుతున్నాయి. దీంతో ఈ ఆర్థిక సవాలును అధిగమించడానికి ఏం చేయాలనే ప్రశ్న అందరినీ వేధిస్తోంది. దీనికి మనం ఇప్పుడు సమాధానాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. భారతీయుల ఆర్థిక ప్రణాళికల్లో పిల్లల చదువులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంటారు. బడిలో చేరినప్పటి నుంచి మొదలుకొని.. ఉన్నత విద్య వరకు మొత్తం ఎంత కావాలో ముందుగానే ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందుకోసం పిల్లలు చిన్న వయసులో ఉన్నప్పటి నుంచే.. దీర్ఘకాలిక దృష్టితో ఎక్కువ రాబడి అందించే పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం ప్రారంభించాలి. అప్పుడు మాత్రమే ఎలాంటి చిక్కులు లేకుండా పిల్లల్ని ఉన్నత చదువులు చదివించడంలో తల్లిదండ్రులు విజయం సాధించొచ్చు.కాస్త పేరున్నటువంటి బడిలో పిల్లల్ని చేర్పించాలంటే సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు




ఖర్చవుతుంది. ఇతర ఖర్చులు అదనం. స్కూల్‌లో చేర్చినప్పట్నుంచి.. ఉన్నత విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు ఖర్చు ఎంతవుతుందన్నది అంచనా ముందే వేస్కోవాలి. దీనితో ఎంత మొత్తం పెట్టుబడి పెట్టాలనే విషయంపై స్పష్టత వస్తుంది.మొత్తం ఒకేసారి అవసరం ఉండదు కాబట్టి.. దశల వారీగా ఎప్పుడు ఎంత మొత్తం కావాలన్నది తెలుసుకుంటే.. దానికి అనువైన పథకాల్లో ఇన్వెస్ట్ చేసేందుకు వీలవుతుంది. పిల్లల అవసరాలకు పెట్టుబడులు పెట్టేటప్పుడు.. లాంగ్ టర్మ్‌లో మంచి రిటర్న్స్ అందించే వాటినే ఎంచుకోవాలి.పిల్లల చదువుల కోసం పెద్ద మొత్తంలో కూడబెట్టేందుకు ఒక పథకంపైనే ఆధారపడితే చాలదు. సేఫ్‌గా ఉండే రికరింగ్ డిపాజిట్లు మొదలు.. ఎక్కువ నష్టభయం ఉండే షేర్ల వరకు పెట్టుబడులు పెడుతుండాలి. ఈక్విటీ ఫండ్స్‌తో సహా డెట్ పథకాల్ని ఎంచుకోవాలి. ఎక్కువ నష్టభయం ఉండే ఈక్విటీ స్కీమ్స్‌కు ఎంత కేటాయించాలి.. సురక్షిత పథకాలకు ఎంత మళ్లించాలనేది కూడా కీలకం. 10-12 సంవత్సరాల వ్యవధి ఉన్నప్పుడు.. ఈక్విటీ ఆధారిత పెట్టుబడుల్ని ఎంచుకోవాలి. నాలుగైదేళ్లలోనే డబ్బు వెనక్కి రావాలనుకుంటే డెట్ పథకాల్ని పరిశీలించాలి.ఫండ్లలోనూ మదుపు..పిల్లల ప్రత్యేక అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని కొన్ని మ్యూచువల్ ఫండ్ కంపెనీలు కూడా ప్రత్యేక పథకాల్ని తీసుకొస్తున్నాయి. చైల్డ్ గిఫ్ట్ ప్లాన్, చైల్డ్ కెరీర్ ప్లాన్ వంటివి ఉంటాయి. సెబీ రూల్స్ ప్రకారం వీటికి ఐదేళ్ల లాకిన్ వ్యవధి ఉంటుంది. లేకపోతే పిల్లలకు 18 ఏళ్లు నిండే వరకు పథకాలు ఉంటాయి. ఈక్విటీల్లో 65 శాతం, డెట్ ఫండ్లలో 35 శాతం వరకు మదుపు చేస్తాయి. వీటిల్లో కాస్త రిస్క్ ఉన్నప్పటికీ.. లాంగ్ టర్మ్‌లో మంచి రిటర్న్స్ వస్తాయని చెప్పొచ్చు.పిల్లల పేరిట పాలసీలతో.తల్లిదండ్రుల మొదటి ప్రాధాన్యం పిల్లల కోసం పొదుపు చేయడమే. అందుకోసమే పలు పెట్టుబడి పథకాల్లో మదుపు చేస్తుంటారు. పిల్లల అవసరాలకు మొత్తం డబ్బు అందుబాటులో ఉంటుందని ఏ పథకం కూడా హామీ ఇవ్వదు. పీపీఎఫ్, మ్యూచువల్ ఫండ్లు, బంగారం, షేర్లు, రియల్ ఎస్టేట్ దేంట్లోనైనా మనం పెట్టుబడి పెడుతూ వెళ్తేనే దీర్ఘకాలంలో లాభాలు అందిస్తాయి.ఉదాహరణకు ఏడాది వయసున్న అమ్మాయి లేదా అబ్బాయికి 21 ఏళ్లు వచ్చే వరకు చేతికి రూ. 20 లక్షలు కావాలనుకుందాం. దీని కోసం పేరెంట్స్.. 12 శాతం వార్షిక రాబడి వచ్చే పథకాల్లో సంవత్సరానికి కనీసం రూ. 25 వేల వరకు మదుపు చేయాల్సి ఉంటుంది. దీనిని కూడబెట్టేందుకు ఎలాంటి అనుకోని పరిస్థితులు కూడా అడ్డురావొద్దు. ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉండాలంటే.. పిల్లల కోసం ప్రత్యేకంగా ఉన్న బీమా పాలసీల్ని ఎంచుకోవాలి. పాలసీల్ని కూడా పిల్లల చదువులో భాగం చేస్తే.. ఒకవేళ కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలోనూ వారి చదువు అవాంతరం ఏర్పడదు.

# అంచనాల్ని మించినా ఇన్ఫోసిస్‌కు పెద్ద దెబ్బ.. పడిపోతున్న షేరు.. టార్గెట్ ప్రైస్ తగ్గింపు!




దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్.. గురువారం రోజు నాలుగో త్రైమాసికం ఫలితాల్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. కంపెనీ నికర లాభం రూ. 7969 కోట్లుగా నమోదు కాగా.. ఇది అంచనాల్ని మించి రాణించిందని పేర్కొంది. మొత్తం రూ. 28 డివిడెండ్ కూడా ప్రకటించింది. అయితే అంచనాల్ని మించి రాణించినప్పటికీ.. ఇన్ఫోసిస్ స్టాక్ శుక్రవారం సెషన్‌లో పతనం అవుతోంది.సమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిడీల్స్ చూడండిసమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!డీల్స్ చూడండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!అమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుదేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ క్యూ4 (జనవరి- మార్చి) ఫలితాల్ని విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే కంపెనీ ఫలితాల్లో అంచనాల్ని మించి రాణించినా కూడా.. స్టాక్ మాత్రం శుక్రవారం సెషన్లో పడిపోతోంది. సెషన్ ఆరంభంలోనే తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. స్టాక్ మార్కెట్ సూచీలు కూడా పతనం అవుతున్నాయి. ఆరంభంలో భారీ నష్టాలు ఉండగా.. క్రమక్రమంగా కోలుకుంటున్నాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 160 పాయింట్ల నష్టంతో 72 వేల 300 మార్కు పైన ట్రేడవుతోంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ స్వల్ప నష్టాలతో 21 వేల 950 మార్కు వద్ద కొనసాగుతోంది.ఇన్ఫోసిస్ స్టాక్ ఇవాళ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్న క్రమంలో ఇంట్రాడేలో 3 శాతం వరకు నష్టపోయింది. కిందటి సెషన్లో సంస్థ ఫలితాలకు ముందు స్వల్ప లాభాల్లో ముగిసిన ఇన్ఫోసిస్.. ఇవాళ మాత్రం ప్రారంభంలోనే 2 శాతానికిపైగా నష్టపోయింది. కిందటి సెషన్‌లో షేరు రూ. 1419.25 వద్ద ముగియగా ఇవాళ రూ. 1385 వద్ద ఓపెన్ అయింది. తర్వాత కూడా ఇంట్రాడేలో అలాగే కొనసాగింది. రూ. 1378.75 వద్ద సెషన్ కనిష్టాన్ని తాకింది.ప్రస్తుతం వార్త రాసే సమయంలో ఒక శాతానికిపైగా పతనంతో రూ. 1403.65 వద్ద ఉంది. ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 5.81 లక్షల కోట్ల వద్ద ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 1733 కాగా.. కనిష్ట విలువ రూ. 1215 గా ఉంది.ఇన్ఫోసిస్ మంచి ఫలితాలనే నమోదు చేసినప్పటికీ.. భవిష్యత్తులో వృద్ధికి దోహదం చేసేలా చర్యలు కనిపించలేదని విశ్లేషిస్తున్నారు నిపుణులు. పాజిటివ్ బిజినెస్ అవుట్‌లుక్‌ను మెయింటెయిన్ చేయలేకపోతోందని.. ఇది బలహీన ఫలితాల్ని సూచిస్తుందని చెబుతున్నారు.నికర లాభం ఏకీకృత ప్రాతిపదికన ఇన్ఫోసిస్ సంస్థకు 30 శాతం పెరిగి రూ. 7969 కోట్లు వచ్చినప్పటికీ.. ఆదాయంలో మాత్రం అంచనాల్ని అందుకోలేదు. దాదాపు 13 బ్రోకరేజీ సంస్థలు సగటున రూ. 38,413 కోట్లు సమీక్షా త్రైమాసికంలో ఆదాయం వస్తుందని అనుకున్నా.. అది రూ. 37,923 కోట్లుగానే నమోదైంది.ప్రస్తుతం స్టాక్ పడిపోతున్నా.. కొన్ని బ్రోకరేజీ సంస్థలు ఇప్పటికీ బై రేటింగ్, న్యూట్రల్ రేటింగ్ కొనసాగిస్తున్నాయి. అయితే టార్గెట్ ప్రైస్ మాత్రం తగ్గించడం గమనార్హం. దీంతో రానున్న రోజుల్లో ఈ స్టాక్ ధర మరింత పడిపోయే ప్రమాదం ఉందన్నమాట. అంతకుముందు ఇచ్చిన టార్గెట్ ప్రైస్‌ను కాస్త తగ్గించాయి. అయినప్పటికీ చాలా వరకు ప్రస్తుత ధరతో పోలిస్తే 10 శాతానికిపైగానే ఎక్కువ ఉందని చెప్పొచ్చు.టార్గెట్ ప్రైస్ ఇలా..నువామా టార్గెట్ ప్రైస్‌ను రూ. 1720 గా అంచనా వేసింది. బై రేటింగ్ ఇచ్చింది. ఇది ప్రస్తుత ధరతో పోలిస్తే 21 శాతం ఎక్కువే. జెఫరీస్ టార్గెట్ ప్రైస్ రూ. 1630గా, మోతీలాల్ ఓస్వాల్ రూ. 1650 గా అంచనా వేసింది. నోమురా మాత్రం న్యూట్రల్ రేటింగ్ ఇచ్చి టార్గెట్ ప్రైస్ ప్రస్తుతం ఉన్న రూ. 1400 గా నే పేర్కొనడం గమనార్హం. ప్రభుదాస్ లిల్లాధర్ .. ఇన్ఫీ టార్గెట్ ప్రైస్‌ను రూ. 1375 గా పేర్కొంది. ఇది ప్రస్తుత ధరతో పోలిస్తే ఇంకా తక్కువ.


# డ్రాగన్‌పై గురిపెట్టి.. ఫిలిప్పిన్స్‌కు బ్రహ్మాస్త్రాన్ని అప్పగించిన భారత్.. ఇక ఆట మొదలు..!

మన పొరుగున ఉన్న చైనాకు మన పట్ల ఎంత అక్కసు వెళ్లగక్కుతుందో తెలిసిందే. భారత్‌ను దెబ్బతీయడం కోసం అది ఏం చేయడానికైనా వెనుకాడదు. పాకిస్థాన్‌తో చెలిమి చేస్తూ.. ఆ దేశానికి ఆయుధాలను విక్రయించడంతోపాటు మన పొరుగు దేశాలన్నింటినీ తన వైపు తిప్పుకుంటున్న సంగతి కూడా తెలిసిందే. చైనాకు చెక్ పెట్టడం కోసం భారత్ ఇప్పుడు దాని శత్రు దేశాలను తన వైపు తిప్పుకుంటోంది. కీలకమైన ఆయుధాల విక్రయించేందుకు కూడా ఒప్పందాలు కుదుర్చుకుంటోంది.ప్రధానాంశాలు:ఫిలిప్పిన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అప్పగించిన భారత్2022 జనవరిలోనే ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంచైనాతో ముప్పు నేపథ్యంలో భారత్‌ను ఆశ్రయించిన ఫిలిప్పిన్స్వరమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని15 గెలుచుకోండిడీల్స్ చూడండిసమయం తెలుగు లక్కీ డ్రాలో పాల్గొని 15 గెలుచుకోండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!డీల్స్ చూడండిగర్భిణుల్లో కాళ్ల వాపు తగ్గించే ఆహారాలు..!అమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుడీల్స్ చూడండిఅమెజాన్‌లో ఏప్రిల్ 18 వరకు మెగా ఎలక్ట్రానిక్స్ డేస్ ఎ టాప్ బ్రాండ్ స్మార్ట్‌ఫోన్స్, లాప్‌టాప్స్ ఇంకా మరెన్నో వాటిపై 80% వరకు తగ్గింపుభారత్ ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ఆయుధ దిగుమతిదారు అనే సంగతి తెలిసిందే. ప్రపంచ ఆయుధ దిగుమతుల్లో 11 శాతం వాటా మనదే. ఓ పాకిస్థాన్, మరో పక్క చైనా.. ఇంకో పక్క ఉగ్రవాదం నుంచి ఎదురవుతోన్న సవాళ్లను ఎదుర్కోవడానికి మన దేశం సైన్యాన్ని పటిష్టం చేయడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి వస్తోంది. అందులో భాగంగానే రష్యా,



అమెరికా, ఫ్రాన్స్ తదితర దేశాల నుంచి అత్యాధునిక ఆయుధాలను కొనుగోలు చేస్తోంది. ఇన్నాళ్లపాటు ఆయుధాల దిగుమతులకే పరిమితమైన భారత్.. ఇప్పుడు ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది.భారత్ తాజాగా తోటి ఆసియా దేశమైన ఫిలిప్పిన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను ఎగుమతి చేసింది. భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ సూపర్ సోనిక్ మిస్సైళ్లను ఫిలిప్పిన్స్ మెరైన్ కార్పొరేషన్‌కు అప్పగించింది. బ్రహ్మోస్ మిస్సైల్ సిస్టమ్ శుక్రవారం ఫిలిప్పిన్స్‌కు చేరుకుంది. బ్రహ్మోస్ క్షిపణుల కోసం భారత్, ఫిలిప్పిన్స్ మధ్య 2022 జనవరిలోనే 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందంలో భాగంగా మూడు ఎక్స్‌పోర్ట్ వేరియంట్ల బ్రహ్మోస్ మిస్సైల్ వెపన్ సిస్టమ్‌లను మనీలాకు అందజేశారు. ఒక్కో సిస్టమ్‌లో రెండు మిస్సైల్ లాంఛర్లతోపాటు ఓ రాడార్, ఓ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంటాయి. ఈ మిస్సైల్ లాంఛర్ల నుంచి పది సెకన్ల వ్యవధిలో రెండు మిస్సైళ్లను ప్రయోగించొచ్చు. ఈ క్షిపణులను నేల మీది నుంచి మాత్రమే కాకుండా.. జలాంతర్గాములు, నౌకలు, ఎయిర్‌క్రాఫ్ట్‌ల నుంచి కూడా ప్రయోగించవచ్చు. ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరిన రెండేళ్ల తర్వాత తొలి బ్యాచ్ బ్రహ్మోస్ క్షిపణులు భారత్ నుంచి ఫిలిప్పిన్స్ చేరాయి.భారత్ ఆయుధాలను ఎగుమతి చేయడం ఇదే ప్రథమం కాదు. డోర్నియర్-228 ఎయిర్‌క్రాఫ్ట్, ఆర్టిలరీ గన్స్, ఆకాశ్ మిస్సైళ్లు, రాడార్లు, పినాక రాకెట్లు, థర్మల్ ఇమేజర్లు తదితర చిన్న చిన్న ఆయుధాలను భారత్ ఇప్పటి దాకా ఎగుమతి చేసింది. కానీ ఫిలిప్పిన్స్‌తో కుదుర్చుకున్న బ్రహ్మోస్ ఒప్పందం భారత్‌కు అతిపెద్ద మిలటరీ ఎగుమతుల ఒప్పందమని చెప్పొచ్చు.ఇది కేవలం ఆయుధాల ఎగుమతి.. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించడానికి మాత్రమే పరిమితమైన ఒప్పందం కాదు. చైనాను నిలువరించే ప్రయత్నాల్లోనూ ఇదో ముందడుగు కానుంది. ఎందుకంటే.. చైనాకు సరిహద్దు వివాదాలు మన దేశానికే పరిమితం కాలేదు. దాదాపుగా పొరుగున ఉన్న అన్ని దేశాలతోనూ డ్రాగన్‌కు వివాదాలున్నాయి. ఇక దక్షిణ చైనా సముద్రం విషయంలోనైతే తైవాన్ నుంచి ఇండోనేసియా దాకా ఆ సముద్రంతో తీరం పంచుకుంటోన్న పలు దేశాలతో చైనాకు వివాదాలు ఉన్నాయి. ఇప్పుడు ఫిలిప్పిన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణుల విక్రయం తర్వాత.. ఈ ప్రాంతంలో భారత్ నుంచి ఆయుధాల కొనుగోలుకు మిగతా దేశాలు కూడా ముందుకొచ్చే అవకాశం ఉంది.అమెరికా, ఫ్రాన్స్, రష్యా, చైనాలు ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారులుగా ఉన్నాయి. రష్యా ప్రస్తుతం ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా ఇతర దేశాలకు ఆయుధాలను ఎగుమతి చేసే పరిస్థితుల్లో లేదు. ఇక అమెరికా ఆయుధాల ధర చాలా ఎక్కువ. ఫ్రాన్స్ విషయంలోనూ ధర అవరోధంగా మారుతుంది. చైనా ఆయుధాల ధర తక్కువే అయినప్పటికీ.. వాటి విశ్వసనీయత ప్రశ్నార్థకం. ఈ పరిస్థితులను తనకు అనుకూలంగా మలుచుకొని.. ఆయుధాలను ఎగుమతి చేసే టాప్-10 దేశాల్లో ఒకటిగా మారే దిశగా భారత్ అడుగులేస్తోంది.

# వాట్సాప్‌లో మరో ఇంట్రెస్టింగ్ ఫీచర్. ఇక ఆ సమస్యలకు చెక్




ఇటీవల కాలంలో యువత ఎక్కువగా వాట్సాప్‌ను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెటా యాజమాన్యంలోని వాట్సాప్ కూడా వినియోగదారుల మంచి అనుభూతిని ఇవ్వాలనే లక్ష్యంతో కొన్ని నెలలుగా అనేక ఫీచర్లపై పని చేస్తోంది.వాట్సాప్ తాజాగో మరొక ఫీచర్‌ను అప్‌డేట్ చేసే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది మీరు ముందుగా ఎవరికి టెక్స్ట్ చేయాలో నిర్ణయించడంలో మీకు సహాయపడవచ్చని చెబుతున్నారు. ఇటీవల ఆన్‌లైన్‌లో ఉన్న పరిచయాల జాబితాను మీకు చూపే ఫీచర్‌పై వాట్సప్ పని చేస్తుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాట్సాప్ తాజా ఫీచర్ గురించి వివరాలను తెలుసుకుందాం.వాట్సాప్ బీటా వినియోగదారులకు ఇటీవల ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌లో యాక్టివ్‌గా ఉన్న పరిచయాల జాబితాను చూపుతుంది. ఇటీవల ఆన్‌లైన్‌లో ఉన్న కొన్ని ఎంపిక చేసిన పరిచయాలు మాత్రమే ఈ జాబితాలో చూపుతాయని గమనించాలి. మీరు మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్‌లో ఇటీవల ఎవరు యాక్టివ్‌గా ఉన్నారో? మీ టెక్స్ట్‌లకు సమాధానం ఇవ్వడానికి లేదా ముందుగా మీ కాల్‌లను పికప్ చేసే అవకాశం ఉన్నవారిని తనిఖీ చేయాలనుకుంటే ఈ ఫీచర్ ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఫీచర్ ప్రతి కాంటాక్ట్‌కు సంబంధించిన కార్యాచరణ స్థితిని వ్యక్తిగతంగా తనిఖీ చేయాల్సిన అవసరాన్ని తీసివేయడం ద్వారా వినియోగదారుల సందేశ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. వినియోగదారుల గోప్యతను దృష్టిలో ఉంచుకుని బీటా సమాచార నివేదిక ఈ జాబితాలలో వినియోగదారులు చివరిసారిగా చూసిన మరియు ఆన్‌లైన్ స్థితిని చూపదు.ప్రస్తుతానికి గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఆండ్రాయిడ్ కోసం వాట్సాప్ బీటాకు సంబంధించిన తాజా వెర్షన్‌కి అప్‌డేట్ చేసే ఎంపిక చేసిన బీటా టెస్టర్‌ల సమూహానికి కొత్త ఫీచర్ అందుబాటులో ఉంది. రాబోయే వారాల్లో ఇది మరింత మంది వినియోగదారులకు అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. మీ పరిచయాలతో ఇంటరాక్ట్ అయ్యేలా ప్రోత్సహించడానికి కమ్యూనికేషన్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించబడింది. చాట్‌ల జాబితా దిగువన ఉంచబడిన ఈ ఫీచర్ వినియోగదారులకు వారి కొనసాగుతున్న చాట్‌లకు అంతరాయం కలిగించకుండా సంభావ్య కొత్త సంభాషణలకు అప్రయత్నంగా యాక్సెస్‌ను అందిస్తుంది. కొత్త చాట్‌లను ప్రారంభించడం కోసం సూచనలను స్వీకరించకూడదని ఇష్టపడే వినియోగదారులు చాట్‌ల జాబితా దిగువన ఉన్న ప్రత్యేక విభాగాన్ని మూసివేయడం ద్వారా సులభంగా నిలిపివేయవచ్చు.

## నాలుగో రోజూ స్టాక్ మార్కెట్లలో నష్టం.. నెస్లే ఇండియాకు భారీ పతనం..!



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం వరుసగా నాలుగో రోజు నష్టాలతో ముగిశాయి. తొలుత లాభాలతోనే సూచీలు ట్రేడయినా బ్యాంకింగ్ స్టాక్స్ పతనం కావడంతో నష్టాలతోనే ముగిశాయి. అమెరికా ద్రవ్యోల్బణం ఆందోళనకర రీతిలోనే కొనసాగుతుండటంతో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించే విషయమై మరింత జాప్యమయ్యే సంకేతాలు వెలువడటంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది.ఫలితంగా బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 455 పాయింట్లు (0.63శాతం) నష్టపోయి, 72,489 పాయింట్ల వద్ద నష్టపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 152 పాయింట్ల నష్టంతో 21,996 పాయింట్ల వద్ద స్థిర పడింది. సెన్సెక్స్’లో నెస్లే ఇండియా, టైటాన్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్ స్టాక్స్ 2-3శాతం నష్టపోగా, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్ స్టాక్స్ కూడా నష్టాలతోనే ముగిశాయి.నెస్లే ఇండియా తన మిల్క్ పొడిలో పంచదార కలిపిందని ఆంగ్ల దిన పత్రికలో వచ్చిన వార్తలను కేంద్రం సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించింది. దీంతో నెస్లే ఇండియా షేర్ భారీగా నష్టపోయింది. జస్ట్ డయల్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో 32 శాతం గ్రోత్ సాధించి రూ.115.6 కోట్ల నికర లాభం గడించిందన్న వార్తలతో ఆ సంస్థ షేర్ 13 శాతం పుంజుకున్నది. ఇక దేశీయ స్టాక్ మార్కెట్ లో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ గురువారం రూ.లక్ష కోట్లు తగ్గి రూ.393.26 లక్షల కోట్లకు పడిపోయింది. బీఎస్ఈ 30 ఇండెక్సులో 1930 స్టాక్స్ నష్టాలతో, 1867 స్టాక్స్ లాభాలు గడించగా, 132 స్టాక్స్ యధాతథంగా ముగిశాయి.

## వాట్సాప్‌లో ఇంట్రెస్టింగ్ ఫీచర్.. ఆన్‌లైన్‌లో ఎవరు ఉన్నారో చెప్పేస్తుంది



ప్రతీ ఒక్కరి స్మార్ట్ ఫోన్‌లో కచ్చితంగా ఉండే యాప్స్‌లో వాట్సాప్ ముఖ్యమైంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ కలిగిన యాప్స్‌లో ఇదీ ఒకటి.ఎప్పటికప్పుడు యూజర్ల అవసరాలకు అనుగుణంగా కొంగొత్త ఫీచర్లను తీసుకొస్తుంది కాబట్టే వాట్సాప్‌కు ఇంతటి ఆదరణ లభిస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా వాట్సాప్ మరో ఇంట్రెస్టింగ్ ఫీచర్‌ను తీసుకొచ్చే పనిలో పడింది.సాధారణంగా వాట్సాప్‌లో మనకు తెలిసిన వ్యక్తి ఆన్‌లైన్‌లో ఉన్నాడో లేదో ఎలా తెలుస్తుంది.? ఇందుకోసం సదరు వ్యక్తి ప్రొఫైల్‌ను క్లిక్ చేసి చూడాలి. ఒకవేళ ఆన్‌లైన్‌లో ఉంటే ఆన్‌లైన్‌లో ఉన్నట్లే లేదంటే లాస్ట్ సీన్ ఎప్పుడుందో కనిపిస్తుంది. మరి అలా కాకుండా ఆన్‌లైన్‌లో ఎవరెవరు ఉన్నారో వారి జాబితాను ఒకచోట చూపిస్తే ఎలా ఉంటుంది.? అచ్చంగా ఇలాంటి ఫీచర్‌నే తీసుకొచ్చే పనిలో పడింది వాట్సాప్. ప్రస్తుతం ఈ ఫీచర్ టెస్టింగ్ స్టేజ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం వాట్సాప్‌లో మనం ఎవరితోనైనా చాట్ చేయాలంటే కింద కుడివైపు ఉండే ‘ప్లస్’ సింబల్‌ను క్లిక్ చేసి చాట్‌ను సెలక్ట్ చేసుకొని మెసేజ్ చేస్తుంటాం. వాట్సాప్ తీసుకురానున్న ఈ కొత్త ఫీచర్ సహాయంతో ‘ప్లస్’ బటన్‌పై క్లిక్ చేయగానే ఆన్‌లైన్‌లో ఎవరు ఉన్నారో ఒక లిస్ట్ ప్రత్యక్షమవుతుంది. 2.24.9.14 వెర్షన్‌తో ఆండ్రాయిడ్ యూజర్ల కోసం ఈ కొత్త ఫీచర్ బీటా టెస్టింగ్ జరుగుతోంది. ఎవరైతే రీసెంట్‌గా ఆన్‌లైన్‌లో ఉన్నారో వారి వివరాలను ఒక చోట చూపిస్తుంది.మరో ఫీచర్..ఇక స్టేటస్‌కు సంబంధించిన వాట్సాప్ మరో ఇంట్రెస్టింగ్ ఫీచర్‌ను పరిచయం చేయనుంది. యూజర్ల ఎంగేజ్‌మెంట్ కోసం ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొస్తోంది. మన కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వారు ఎవరైనా కొత్తగా స్టేటస్ పెడితే వెంటనే పలానా వ్యక్తి స్టేటస్ పెట్టినట్లు మీకు ఒక నోటిఫికేషన్ వస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్‌ను పరీక్షిస్తున్నారు. త్వరలోనే యూజర్లందరికీ ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చే పనిలో పడింది వాట్సాప్.

## పవర్‌ఫుల్ ల్యాప్‌టాప్‌లు.. కేవలం 20 వేల లోపే.. అద్భుతమైన ఫీచర్స్



7 జనరేషన్ /14 11. ఈ ల్యాప్‌టాప్ ధర రూ. 89,990 అయినప్పటికీ మీరు దీన్ని అమెజాన్‌లో రూ.17,990కి పొందవచ్చు. ఈ ల్యాప్‌టాప్‌పై యజమాని 6 నెలల వారంటీ కూడా ఇచ్చారు.మీరు 11.6-అంగుళాల డిస్ప్లే, స్టోరేజీ, 11తో ల్యాప్‌టాప్‌ను చాలా చౌక ధరలో పొందవచ్చు. దీని ధర రూ. 28,990 అయినప్పటికీ మీరు దీన్ని అమెజాన్‌లో రూ. 18,990కి పొందవచ్చు.640: మీరు 10వ తరం ల్యాప్‌టాప్‌ను కేవలం రూ. 16,799కి పొందవచ్చు. మీకు కావాలంటే మీరు దీన్ని నో కాస్ట్ పై కూడా కొనుగోలు చేయవచ్చు. దాని నెలవారీ కోసం మీరు కేవలం రూ. 814 చెల్లించాలి. ఈ ల్యాప్‌టాప్ టచ్‌స్క్రీన్ ఫీచర్‌తో వస్తుంది.: మీరు ఈ 14 అంగుళాల డెల్ ల్యాప్‌టాప్‌ను కేవలం రూ. 21,974కి పొందవచ్చు. మీరు ఎటువంటి ఖర్చు లేకుండా 11 (అప్‌గ్రేడ్ చేసిన) ల్యాప్‌టాప్‌ను కూడా కొనుగోలు చేయవచ్చు. దీని నెలవారీ రూ. 1,065 మాత్రమే.15: ఈ ల్యాప్‌టాప్ అసలు ధర రూ. 33,990 అయినప్పటికీ, మీరు దీన్ని నుండి 38 శాతం తగ్గింపుతో కేవలం రూ. 20,990కి కొనుగోలు చేయవచ్చు. ఈ ల్యాప్‌టాప్ పైన పేర్కొన్న ల్యాప్‌టాప్‌ల మాదిరిగా సెకండ్ హ్యాండ్ కాదు.



## అమెరికలో కలవర పెడుతున్న భారత విద్యార్థుల మరణాలు..ఎఫ్ఐడీఎస్ సీరియస్!

గతేడాది నవంబర్ నుంచి ఇప్పటి వరకు దాదాపు 11 మంది విద్యార్థులు వేర్వేరు పరిస్థితిల్లో అమెరికాలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఒక్కసారిగా యావత్ భారత్ తీవ్ర భయాదోళనలు వ్యక్తం చేసింది.నిజానికి మన దేశం నుంచి వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులకై అమెరికా వైపుకే మొగ్గు చూపుతుంటారు. ఇప్పుడు ఆ దేశం సురక్షితమేనే అనే సందేహాలు అందరిలోనూ మెదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయా మరణాలపై దర్యాప్తు చేస్తున్న ప్రవాస భారతీయులకు సంబంధించిన ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్(ఎఫ్ఐఐడీఎస్) చాలా షాకింగ్ విషయాలు వెల్లడించింది.ఈ ఘటనలు పునారావృత్తం కాకుండా యూఎస్ అధికారులు, విశ్వవిద్యాలయాలు సంస్థలు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరింది. అంతేగాదు అమెరికాలో ఉండే భద్రతపై పరిజ్ఞానం లేకపోవడం వల్ల పర్యావరణ మరణాలు(మోనాక్సైడ్ విషప్రయోగం, అల్పోష్ణస్థితి), ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరిపించే మానసిక సమస్యలు వల్ల అనుమానాస్పద మరణాలు, హింసాత్మక నేరాలు జరిగినట్లు సర్వేలో వెల్లడించింది. ఆయా కారణాల వల్ల బాధిత విద్యార్థులు మరణాలకు కారణమని ఎఫ్ఐఐడీఎస్ సర్వేలో తేలిందియూఎస్‌లో విద్య అనేది చాలామంది భారతీయ విద్యార్థుల కల అని పేర్కొంది. ఈ భయానక ఘటనలు ఒక్కసారిగా భారత సంతతి విద్యార్థులు, వారి కుటంబాల్లో తీవ్ర భయాందోళనలను రేకెత్తించాయని వెల్లడించింది. ప్రస్తుతం యూఎస్‌లో దాదాపుగా రెండు లక్షలకు పైగా భారత సంతతి విద్యార్థులు ఉన్నట్లు పేర్కొంది. మొత్తం విదేశీ విద్యార్థులలలో సుమారు 25% మంది విద్యార్థుల నుంచి ఫీజులు, ఖర్చులు రూపంలో అమెరికా దాదాపు రూ. 900 కోట్లు వరకు ఆర్జిస్తోందని ఎఫ్ఐఐడీఎస్ చీఫ్ ఖండేరావ్ కాండే అన్నారు. ఈ మరణాలు పెరిగినట్లయితే ఆ ఆదాయానికి గండి పడే అకాశాలు ఉండటమే గాక యూఎస్ విశ్వవిద్యాలయాల భద్రతపై తీవ్ర స్థాయిలో అనుమానాలు వ్యక్తం అయ్యే ప్రమాదం లేకపోలేదని ఎఫ్ఐఐడీఎస్ హెచ్చరించింది.అంతేగాదు దీన్నే అదనుగా చూసుకుని కొందరూ అమెరికా సమాజంపై ద్వేషపూరిత నేరాలకు ఆజ్యం పోసి భారతీయ అమెరికా కమ్యూనిటీ చుట్టూ పుకార్లు వ్యాపించేలా చేస్తున్నట్లు ఎఫ్ఐఐడీఎస్ నివేదికలో పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఎఫ్ఐఐడీఎస్ భారతీయ అమెరికన్ విద్యార్థులు ఆందోళనలు, భద్రతకు సంబంధించిన సర్వేను ప్రారంభించింది. ఆసక్తిగల భారత సంతతి విద్యార్థులు ఈ ఎఫ్ఐఐడీఎస్ వెబ్‌సైట్‌లోని సర్వేలో పాల్గొని తామ ఎదుర్కొంటున్న భయాందోళనలు గురించి వెల్లడించాలని పిలుపునిచ్చింది.అంతేగాదు అంతర్జాతీయ విద్యార్థులు ఎదుర్కొంటున్న భద్రత, శ్రేయస్సుకి సంబంధించిన ఆందోళనలు పరిష్కరించేలా యూఎస్ అధికారులు కొన్ని చర్యలు తీసుకోవాలని కోరింది ఎఫ్ఐఐడీఎస్సురక్షిత విద్యను పెంపొందించడం: చాలామంది విదేశీ విద్యార్థులుకు తాము ఉన్న నిర్థిష్ట ప్రాంతాల్లో జరిగే నేరాలు, ప్రమాదాల పట్ల అవగాహన ఉండకపోదచ్చు . అందువల్ల విద్యాపరంగా సురక్షితంగా ఉండే ప్రాంతాల్లో ఉండేలా నిర్ణయాలు తీసుకునేలా సమాచారం అందించడం లేదా శక్తిమంతంగా ఎలా ఎదుర్కొవాలే అవగాహన కల్పించడం వంటివి చేయాలి.రెస్క్యూ విధానాలు మెరుగుపరచడం: అత్యవసర పరిస్థితుల్లో లేదా ప్రమాదంలో ఉన్న విద్యార్థుల భద్రత లేదా వారి క్షేమం నిర్ధారించేలా తక్షణ ప్రతిస్పందన, సమర్థవంతమైన రెస్క్యూ విధానాలు చాలా ముఖ్యమైనవి. దీని వల్ల అంతర్జాతీయ విద్యార్థుల ప్రమాదాలను నియంత్రించగలుగుతాం. తద్వార విద్యారుల జీవితాలను కాపాపడి వస్తారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com